మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాళి



నర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి, మార్చి 7: మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం అమ్మమ్మ జటంగి నర్సమ్మ ఇటీవల మరణించగా, శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వారి నివాసానికి వెళ్లి నర్సమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, రైతుబంధు జిల్లా మాజీ కో ఆర్డినేటర్ ఎస్‌కే.రంజాన్, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గుండగాని దుర్గయ్య, గాజుల యాదగిరి, ఆంగోతు నరేశ్, లకావత్ మాన్సింగ్, యాకునాయక్, గోపగాని శ్రీనివాస్, బొంకూరి మల్లేశ్, కొండగడుపుల వెంకటేశ్, సింహాద్రి, కరుణాకర్, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

బీఏఐ జాతీయ ఉపాధ్యక్షుడిగా డీవీఎన్ రెడ్డి

డీవీఎన్ రెడ్డి

నల్లగొండ, మార్చి 7 : బిల్డర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షునిగా నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం వెల్మగూడెం గ్రామానికి చెందిన డీవీఎన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన బిల్డర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి రాజు జాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా డీవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తాను జాతీయ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంలో సహకరించిన అసోసియేషన్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో కాంట్రాక్టర్స్ ఎదురుకొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని చెప్పారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : సీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రామకృష్ణారెడ్డి

నడిగూడెం, మార్చి 7: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏటీఎం కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలను ఇతరులను తెలపవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో ఎస్ఐ అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, మూర్తి, ఏఎస్ఐ జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా వేణారెడ్డి

సూర్యాపేట టౌన్, మార్చి 7: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొప్పుల వేణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా గట్టు శ్రీనివాస్, డైరెక్టర్లుగా ధరావత్ వీరన్ననాయక్, దాసరి తిరుమల్‌రావు, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపగాని పెద వెంకన్న, ఎం.దామోదర్‌రెడ్డి, ఆర్తి కేశవులు, గోగుల పద్మ, చిన్నోజు నర్సింహాచారి, షేక్ అబ్దుల్ కరీం, ఉప్పల సత్యనారాయణ, మాడ్గుల నవీన్‌కుమార్‌ను నియమించగా, పీఏసీఎస్ అనంతారం చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, ఏడీఏ, మున్సిపల్ ప్రత్యేక అధికారులు డైరెక్టర్లుగా వ్యవహరించనున్నారు.

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఆత్మకూర్.ఎస్, మార్చి 7: మండలంలోని బొప్పారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రమణ సక్రమంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, కార్యదర్శిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జిల్లా బాధ్యుడు గోపగాని రవి గురువారం ఎంపీడీఓ హసీంకు వినతిపత్రం అందజేశారు. నల్లా కనెక్షన్ల కోసం ప్రజలు నెలల తరబడి తిరుగుతున్నా కార్యదర్శి స్పందించడం లేదని, ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో ఇందిరమ్మ ఇండ్ల డాటాను అప్‌లోడ్ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

గర్భిణులకు అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నగేశ్

అర్వపల్లి, మార్చి 7: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూక్యా నగేశ్‌నాయక్ మాట్లాడుతూ.. గర్భిణులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సహజ కాన్పు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్ బోడ సునీత, చొక్కయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి'

నూతనకల్, మార్చి 7: కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం నూతనకల్‌లో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సభల్లో కౌలు రైతులను గుర్తించి భూమి ఉన్న రైతులతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని అన్నారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నామమాత్రంగా నీటిని విడుదల చేస్తుండడంతో చివరి ఆయకట్టు రైతులకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గోడును పట్టించుకోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాంమల్లు, వీరన్న, శ్రీశైలం, నాగమల్లు, వెంకటాచలం, నారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

సర్టిఫికెట్స్ పోయినవి

ATTURI PRAVEEN REDDY, S/o.ATTURI NAGENDAR REDDY, R/o.Vill: NARAYANA PURAM, Mdl: NADIGUDEM, Dist.SURYAPET. నా యొక్క బ్యాగ్ నుండి SSC MEMO, H.T.No.0796401, Degree Memo, HT No.0600940813, MBA Memo, HT No.118L1E0057, మరియు INDIAN PASS PORT No.M7953240 గలవి పోయినవి. దొరికిన వారు సంప్ర:9291666661.

NLG-

పేరు మార్పు

నా పేరు స్టడీ సర్టిఫికెట్లలో లంజపల్లి నిఖిత, S/o. నాగబాబు అని ఉంది. ఆధార్ కార్డులో లింగంపల్లి నిఖిత అని ఉంది. ఇప్పుడు ఆధార్ కార్డులో లంజపల్లి నిఖిత అని మార్చుకుంటున్నాను. మునగాల గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు బోనలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST applicable

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	హుజూర్ : 9182777638

పురుషులతో సమానంగా మహిళలు రాణించాలి

● మహిళా దినోత్సవం వేడుకల్లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకాంక్షించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ రోజుల్లో మహిళలు వ్యవసాయం, పారిశ్రామిక, వ్యాపార, కళా తదితర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం థీమ్‌పై ఏర్పాటు చేసిన సంతకాల సేకరణను కలెక్టర్ సంతకం చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖల మహిళా సిబ్బందికి సన్మానం చేశారు. వారికి ఆటల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారి నరసింహారావు, షెడ్యూల్ కులాల అధికారి కె.లత, మెప్మా పీడీ రేణుక, మాధవి, వాణి పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

మఠంపల్లి: పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీఓ శ్రీనివాసులు

సూర్యాపేట అర్బన్, మార్చి 7: జిల్లావ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష జరగగా జనరల్, ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 8,498 మందికి గాను 8,028 మంది హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భానునాయక్ పరిశీలించారు.

పరీక్ష కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్, ఆర్డీఓ

తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో జరుగుతున్న ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఆయన వెంట తాసీల్దార్ హరిప్రసాద్, ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్ ఉన్నారు.

మఠంపల్లి: హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ మంగా రాథోడ్, ప్రిన్సిపాల్ మంజుల పాల్గొన్నారు.

'మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'

సదస్సులో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

సూర్యాపేట లీగల్, మార్చి 7: మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో మహిళలను చైతన్యవంతం చేసేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి పాల్గొని మాట్లాడారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తమపై జరుగుతున్న వేధింపులు, గృహ హింసలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా న్యాయవాది జి.రమాదేవి, బి.వెంకటరత్నం పాల్గొన్నారు.

దుబ్బ తండాను మోడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలి

● ఆర్డీఓ వేణుమాధవరావు

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు

పెన్‌పహాడ్, మార్చి 7: మండలంలోని దుబ్బతండాను ఇందిరమ్మ మోడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఆర్డీఓ వేణుమాధవరావు అధికారులకు సూచించారు. శుక్రవారం తాసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆయన అనంతరం కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు మోడల్ విలేజ్‌గా తీసుకున్న దుబ్బతండాను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. దుబ్బతండాకు 19 ఇండ్లు మంజూరు కాగా నిర్మాణంలో జాప్యానికి గల కారణాలపై ఎంపీడీఓ వెంకటేశ్వర్రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ లాలునాయక్, ఏఆర్ఐ అజీజ్, ఏపీఓ రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

● ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సూర్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సూర్యనారాయణ

నేరేడుచర్ల, మార్చి 7: కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొప్పోజు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బోడల్‌దిన్న గ్రామంలో కత్తి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు సంఘం మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత నాలుగేండ్లుగా తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు ఉద్యమిస్తుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, సన్న ధాన్యానికి ఇచ్చే బోనస్ తక్షణమే రైతుల అకౌంట్లలో జమ చేయాలన్నారు. ఈ నెల 15న హుజూర్‌నగర్‌లో జరిగే రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కాటికోల వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పన రాంరెడ్డి, నాయకులు యల్లబోయిన వెంకన్న, దామరచర్ల సైదులు,శ్రీను పాల్గొన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

వేడుకల్లో పాల్గొన్న మహిళలు

సూర్యాపేట అర్బన్, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల రాజు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలకు పాటలు, డ్యాన్స్, స్పీచ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో గంగాధర్, సత్యేందర్, సలేహా బేగం, శివప్రసాదర్, దీప, సరిత, స్వాతి పాల్గొన్నారు.

ప్రజావాణి యథాతథం

సూర్యాపేట, మార్చి 7: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో రద్దయిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీ నుంచి యథాతథంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టెక్నికల్ కోర్సు ఫలితాలు విడుదల

సూర్యాపేట అర్బన్, మార్చి 7: జనవరి నెలలో నిర్వహించిన టెక్నికల్ కోర్సు ఫలితాలు విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.డ్రాయింగ్, టైలరింగ్, టైపింగ్ లోయర్, హయ్యర్ ఫలితాలు WWW.bse.telangana.gov.in వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే పాసైన అభ్యర్థులకు మెమోలు అందజేస్తామని వెల్లడించారు.

నేడు వైవిధ్య భరిత ఉచిత కళా ప్రదర్శన

సూర్యాపేట అర్బన్, మార్చి 7: జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవన్‌లో శనివారం వైవిధ్య భరిత ఉచిత కళా ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు పెండెం కృష్ణకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సమస్త దేశీయ, విదేశీ నాణేలు, నోట్లు, స్టాంపులు, ప్రాచీన వస్తువులు ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. ప్రదర్శన ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకు కొనసాగుతుందని, ప్రజలు ఉచితంగా పాల్గొనవచ్చని తెలిపారు.

ఉపాధి హామీ నిధులపై విచారణ

మేళ్లచెర్వు, మార్చి 7: మండల కేంద్రంలో గతంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి తమ ఖాతాలో జమ అయిన డబ్బులను తమ ప్రమేయం లేకుండా డ్రా చేశారని పలువురు ఫిర్యాదు చేయడంతో డీఆర్‌డీఏ డిప్యూటీ సీఈఓ శిరీష స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం విచారణ చేపట్టారు. గత రికార్డులను పరిశీలించి ఫిర్యాదుదారుల నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, ఇన్‌చార్జి ఎంపీఓ ఫరీద్, ఏపీఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

పెన్‌పహాడ్, మార్చి 7: మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పల్లెపంగు రాణి ఫిబ్రవరి 2న అనారోగ్యంతో మృతిచెందారు. రాణితో పాటు పదో తరగతి చదివిన పలువురు ఆమె కుమార్తెల చదువుల నిమిత్తం శుక్రవారం రూ.76 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో రాయికింది కల్యాణి, దుర్గ వీరయ్య, రాకేశ్, సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, వినోద్, రామకృష్ణ, శ్రీను, రమేశ్, వెంకటనారాయణ, రంగా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో కూలీల సంఖ్యను పెంచాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు

నాగారం: ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

నాగారం, మార్చి 7: మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ రాంబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీల సంఖ్యను పెంచుతూ పనుల్లో నాణ్యతను పాటించాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సమయపాలన పాటిస్తూ పనులు చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ కె.మారయ్య, ఏపీఓ రవి, ఆర్ఐ అల్లావుద్దీన్, పంచాయతీ కార్యదర్శి సురేశ్, ఈసీ ముక్కంటి, టీఏ సురేశ్, రామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండలంలోని కోమటిపల్లిలో ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ గోపి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత గ్రామాలే లక్ష్యంగా పని చేయాలి

● డీఎంహెచ్ఓ కోటాచలం

వైద్య శిబిరంలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ

పాలకవీడు, మార్చి 7: క్షయ రహిత గ్రామాలే లక్ష్యంగా వైద్య సిబ్బంది పని చేయాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. శుక్రవారం మండలంలోని మీగడం పహాడ్ తండాలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి పరీక్షల శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతర దగ్గు, రాత్రిపూట జ్వరం, ఆయాసం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు ఉన్నవారు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 12 వరకు మండలంలోని పలు గ్రామాల్లో క్షయ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి పి.నాగిని, కమ్యూనిటీ హెల్త్ అధికారి శ్రీనివాస్, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

● ఆర్డీఓ సూర్యనారాయణ

ఇండ్ల శంకుస్థాపనలో ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడ రూరల్, మార్చి 7: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆర్డీఓ సూర్యనారాయణ సూచించారు. గుడిబండ గ్రామంలో శుక్రవారం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వి. రామచందర్‌రావు, తాసీల్దార్ వాజీద్ అలీ, ఎంపీఓ పాండురంగన్న, ఏఈ సత్యనారాయణరాజు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, గ్రామస్తులు టి.వరప్రసాద్‌రెడ్డి, నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు, హసన్‌అలీ, ఎండీ.రఫీ, రాధారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

గరిడేపల్లి, మార్చి 7: మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో కుక్కునూరు శంకరయ్య, జాన కమ్మల జ్ఞాపకార్థం కల్మల్‌చెర్వు గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో జమ్మిగడ్డ లయన్స్‌క్లబ్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 120 మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో కల్మల్‌చెర్వు మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు జమ్ము మగతనాయక్, సైదిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'తల్లిదండ్రుల కలలను విద్యార్థులు సాకారం చేయాలి'

మాట్లాడుతున్న క్రికెటర్ అయ్యప్ప

కోదాడ టౌన్, మార్చి 7: విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఐపీఎల్ క్రికెట్ క్రీడాకారుడు బండారు అయ్యప్ప అన్నారు. కోదాడ పట్టణంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతల బహుమతుల ప్రదానోత్సవానికి శుక్రవారం ఆయన హాజరయ్యారు. అంతకుముందు సన కాలేజీ విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి మంచి పేరు సంపాదించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎండీ.నౌమన్, ప్రిన్సిపాల్ నాగప్రసాద్, క్రికెట్ క్రీడాకారుడు లాజర్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు సన్మానం

చిలుకూరు: బేతవోలు ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు



అర్వపల్లి: తిమ్మాపురం ఉన్నత పాఠశాలలో.

చిలుకూరు, మార్చి 7: మండల పరిధిలోని బేతవోలు ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు కల్పన, సీఆర్పీ విజయనిర్మల, బోధనేతర సిబ్బంది రాజ్యంను ఎంఈఓ గురవయ్య, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు చందా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు కుంభం ప్రభాకర్, ఉపాధ్యాయులు వర్దేల్లి కృష్ణ, వెంకన్న, మురళి, సుబియ, సుల్తానా, మాధవి, రేహనాబేగం, లలిత, ఇందిరమ్మ పాల్గొన్నారు.

విద్యార్థుల